


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 06-10-2024 | సంపుటి - 21 | సంచిక -174 | రూ : 4 | పేజీలు: 8





## హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

- హైడ్రా చేపట్టబోయే కార్యక్రమాలకు చట్టబద్ధత
- ఇక నుంచి హైడ్రాకు మరిన్ని అధికారులు

**తెలంగాణ బ్యూరో:** హైడ్రాకు విస్తృత అధికారులు కల్పిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ ఆర్డినెన్స్‌కు తాజాగా గవర్నర్ ఆమోదం లభించింది. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన చట్టాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించబోతున్నట్టు తెలుస్తోంది. హైడ్రా ఇప్పటికే అనేక నిర్మాణాలను నేలమట్టం చేసింది. ముఖ్యంగా బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలు కూల్చేసింది. అయితే హైడ్రాకు చట్టబద్ధత లేదన్న విమర్శలు వచ్చాయి. దీంతో తాజాగా ఆర్డినెన్స్ తీసుకొచ్చింది.

## కాంగ్రెస్ మోస కారి..
# అసలే నమ్మొద్దు

- తెలంగాణలో రుణ మాఫీ ఎగగొట్టింది
- ఆ పార్టీని రైతులు నమ్మొద్దు
- ఇటీవల డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ కాంగ్రెస్ నేత
- ఆ డబ్బుతోనే ఎన్నికల్లో గెలవాలని ఆ పార్టీ చూస్తోంది
- హస్తం పార్టీని అర్బన్ నక్సల్స్ రూల్ చేస్తున్నారు
- మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ



**తెలంగాణ బ్యూరో:**

కాంగ్రెస్ మోసకారి పార్టీ అని ప్రధాని మోడీ ఆరోపించారు. తెలంగాణలో రుణమాఫీ ఎగ్గొట్టిన ఆ ఆపార్టీ ఇతర రాష్ట్రాల్లో మళ్లీ ఇదే తరహా హామీలు ఇచ్చి మోసం చేస్తోందని.. రైతులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన డ్రగ్స్ స్కామ్ లో కాంగ్రెస్ నేత ఇరుక్కున్నారని విమర్శించారు. ఇటీవల ఢిల్లీలో రూ. 5000 కోట్ల విలువైన డ్రగ్స్ రాకెట్‌లో కాంగ్రెస్ నేత ఉండటాన్ని ప్రస్తావించారు. ఈ డబ్బుతోనే కాంగ్రెస్ ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని ఫైర్ అయ్యారు. శనివారం మహారాష్ట్రలోని వాసింలో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 02న దక్షిణ ఢిల్లీలోని మహిపాల్‌పూర్‌లోని ఓ గోడౌన్‌లో ఢిల్లీ పోలీసులు 560 కిలోల కొకైన్, 40 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. దీని విలువ రూ.5620 కోట్లుగా అంచనా వేశారన్నారు. డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో అర్బన్ నక్సల్స్ ఉన్నారని.. వారే ఆ పార్టీని రూల్ చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అత్యంత ప్రమాదకర అజెండాతో దేశంలో బలపడాలని చూస్తున్నది.. పార్టీని ఓడించేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. మనదేశాన్ని ద్వేషించే విదేశీ శక్తులు కాంగ్రెస్ పార్టీతో అంటకాగుతున్నారని విమర్శించారు. బ్రిటిష్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్ కూడా దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులను తమతో సమానంగా పరిగణించదని దుయ్యబట్టారు.

### రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి

అనంతరం సంత్ సేవా లాల్ మహారాజ్ సమాధి వద్దకు వెళ్లి సంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్ మ్యూజియాన్ని ప్రారంభించారు. ముంబయిలో మొట్టమొదటి భూగర్భ మెట్రో లైన్‌ను ప్రారంభించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 18వ విడత నిధులు విడుదల చేశారు. దీని ద్వారా సుమారు 9.4 కోట్ల మంది రైతులకు సుమారు రూ.20,000 కోట్ల సహాయం అందింది.

## రేవంత్.. నిన్ను వదిలిపెట్టం

- మోడీకే భయపడలే.. చిట్టి నాయుడువి నువ్వెంత
- నీపై పరువు నష్టం దావా వేస్తా
- కొండా సురేఖ క్షమాపణ చెప్పాలి
- లేకపోతే ఎవ్వరిని విడిచిపెట్టం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తెలంగాణ బ్యూరో :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవిలో ఉండి దిక్కుమాలిన, రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టేది లేదన్నారు. త్వరలో రేవంత్‌రెడ్డిపై పరువు నష్టం దావా వేస్తానన్నారు. 'నీ గబ్బు మాటలకు, నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం. ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రి క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోడీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయ్యిండు. ఇక ఆగుతలేడు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం. మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దు. నీకు పైసలు, కమిషన్లు కావాలి. రాహుల్ గాంధీకి పంపాలి.. కుర్చీ కాపాడుకోవాలి. నీ బాధ అర్థమవుతుంది. నీకు అంత పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మందిమి చందాలు వేసుకునే నీ ముఖాన కొడుతాం. కానీ పేదల ఇండ్లు కూలగొట్టకు.. చందా పైసలను తీసుకెళ్లి ఢిల్లీకి కప్పం కట్టి ముఖ్యమంత్రి పదవి కాపాడుకో' అని కేటీఆర్ ఘాటు విమర్శలు చేశారు.




## నిలువెత్తు నిర్లక్ష్యం

- గర్భిణిని పట్టించుకోని గాంధీ సిబ్బంది
- తీవ్ర రక్తస్రావంతో దుర్మరణం

**తెలంగాణ బ్యూరో:** ఎన్ని ఘటనలు జరిగినా గాంధీ ఆస్పత్రి సిబ్బంది తీరు మాత్రం మారడం లేదు. తాజాగా ఓ గర్భిణిపట్ల గాంధీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో ఆ గర్భిణి తీవ్ర రక్తస్రావమై ప్రాణాలు కోల్పోయింది. నల్లగొండ జిల్లా నిడమానూరుకు చెందిన చింతమల్ల వెంకటరమణ అనే గర్భిణీ గత నెల సెప్టెంబర్ 5న గాంధీ ఆసుపత్రిలో చేరారు. గాంధీలో డాక్టర్లు సరిగా పట్టించుకోకపోవడంతో తీవ్ర రక్త స్రావమై తన భార్య చనిపోయిందని ఆమె భర్త వెంకటేశ్ ఆరోపిస్తున్నారు.

## మద్యం తాగి విసిగిస్తున్నాడని..
# తండ్రిని చంపిన తనయుడు

**రంగారెడ్డి జిల్లాలో ఘటన**

**తెలంగాణ బ్యూరో :** మద్యం తాగి నిత్యం ఇంట్లో గొడవ చేస్తూ కుటుంబాన్ని విసిగిస్తున్నాడని ఓ కొడుకు కన్న తండ్రినే హత్య చేశాడు. ఈ దారుణమైన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఉట్ పల్లి ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో చోటుచేసుకుంది. కాలనీకి చెందిన కావలి రాములు కుటుంబాన్ని పట్టించుకోకుండా మద్యానికి బానిసయ్యాడు. రోజూలాగే డబ్బుల కోసం గొడవకు దిగాడు. రాములు కుమారుడు శివకుమార్ సముదాయించే ప్రయత్నం చేయగా తనపై కూడా చేయి చేసుకున్నాడు. దీంతో ఆవేశానికి గురైన శివకుమార్ తండ్రి తలపై ఆయుధంతో బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడ్డ రాములు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## మహ్మద్ ప్రవక్తపై నర్సింహానంద్ అనుచిత వ్యాఖ్యలు..

**పాతబస్తీలో ముస్లింల నిరసనలు**



**తెలంగాణ బ్యూరో :** యతి నర్సింహానంద్ సరస్వతి మహ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ముస్లింలు రోడ్డెక్కారు. నిరసనలు వ్యక్తం చేసి నర్సింహానంద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చార్మినార్ ముందు ముఫ్తీ ఖాలీద్ మోహియొద్దీన్, పలు ముఫ్తీలు, ఉలేమాలు, పలు సంస్థ సభ్యులు, ముస్లింలతో కలిసి నిరసనలు తెలిపారు. యతి నర్సింహానంద్ సరస్వతి ఫోటోలు నేలపై వేసి తొక్కుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ఆరాధ్యుడైన మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసి తమ మనోభావాలను దెబ్బ తీసిన నర్సింహానంద్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘజియాబాద్‌లోని లోహియా నగర్‌లోని ఇటీవల జరిగిన ఓ బహిరంగ కార్యక్రమానికి యతి నర్సింహానంద్ సరస్వతి హాజరయ్యారు. ప్రతి ఏటా దసరాకు రావణుడిని దహనం చేయడానికి బదులు ఇకపై మొహమ్మద్ ప్రవక్త దిష్టిబొమ్మను కాల్చండంటూ పిలుపునిచ్చారు. ఈ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. దీనిపై దేశవ్యాప్తంగా ఉన్న ముస్లిం సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## వడోదర, రాజ్‌కోట్ ఎయిర్‌పోర్ట్స్‌కు
# బాంబు బెదిరింపులు

- ఇటీవల బెంగళూరులోని మూడు కాలేజీలకూ..
- కలకలం సృష్టిస్తున్న బాంబు బెదిరింపులు




**నేషనల్ బ్యూరో :** ఇటీవల బాంబు బెదిరింపులు అధికమయ్యాయి. దేశవ్యాప్తంగా పాఠశాలలకు, విమానాశ్రయాలకు, షాపింగ్ మాల్స్‌కు బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. శుక్రవారం కూడా బెంగళూరులోని మూడు కళాశాలలకు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. శనివారం గుజరాత్‌లోని వడోదర, రాజ్‌కోట్ ఎయిర్‌పోర్ట్స్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. గుర్తు తెలియని వ్యక్తులు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌కి ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులకు పాల్పడ్డారు. సీఐఎస్ఎఫ్ బలగాలకు శనివారం ఉదయం 11 గంటలకు ఈ మెయిల్ వచ్చింది. బెదిరింపు మెయిల్‌తో పోలీసులు, సీఐఎస్ఎఫ్ బలగాలు వెంటనే అప్రమత్తమై రెండు విమానాశ్రయాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులూ, పేలుడు పదార్థాలూ లభించలేదని అధికారులు వెల్లడించారు. దేశంలోని ఇతర విమానాశ్రయాలకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చినట్లు వడోదర పోలీస్ కమిషనర్ నర్సింహా కోమర్ ధ్రువీకరించారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ అభ్యర్థన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. కాగా, ఇలాంటి బెదిరింపులు రావడం ఇదేమీ మొదటిసారి కాదు. కొన్ని నెలల క్రితం అహ్మదాబాద్, వడోదర, రాజ్‌కోట్ సహా దేశంలోని సుమారు 100 విమానాశ్రయాలపై బాంబులు వేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు ఈ మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు

## రుణమాఫీపై చర్చకు
# బీఆర్ఎస్ సిద్ధమా?

- మల్లిగాడు, ఎల్లిగాడు కాదు.. కేసీఆర్ రావాలి
- నేను సీఎం రేవంత్‌ను ఒప్పించి తీసుకొస్తా..
- కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



తెలంగాణ బ్యూరో : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సవాల్ విసిరారు. రుణమాఫీపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధామా? అని చాలెంజ్ చేశారు. శనివారం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ 'రుణమాఫీపై హరీశ్‌రావుకు సవాల్ చేస్తున్నాను. రుణమాఫీపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధామా?. రుణమాఫీపై చర్చకు మల్లిగాడు, ఎల్లిగాడు కాకుండా కేసీఆర్ రావాలి. సీఎం రేవంత్‌ను ఒప్పించి చర్చకు నేను తీసుకువస్తాను. కేసీఆర్‌ను ఒప్పించి చర్చకు తీసుకువచ్చే కెపాసిటీ హరీష్‌కు ఉందా?. మాతో చర్చకు మీకు భయంగా ఉంటే.. సిద్దిపేటలోనే చర్చ పెట్టండి. రుణమాఫీ విషయంలో పబ్లిసిటీ చేయడంలో మేము ఫేయిల్ అయ్యాం. కానీ, బీఆర్ఎస్ మాత్రం పబ్లిసిటీలో పాస్ అయ్యింది. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని మేమే చెబుతున్నాం. దీనిపై హరీష్ రావు సహా, బీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారు. ఆర్థిక శాఖను కేసీఆర్ దివాలా తీశారు. బీఆర్ఎస్ పాలన సమయంలో ఎనిమిది కిస్తీల్లో లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేకపోయారు. మేం పబ్లిసిటీ దగ్గర ఫెయిల్ అయ్యాం. రుణ మాఫీ అందని రైతులకు ఏ కారణాల వల్ల అందలేదో వివరాలు తెప్పించమని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు' అని పేర్కొన్నారు.

# తక్షణమే రైతు భరోసా పూర్తి స్థాయిలో అమలు చేయాలి

* **ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ ని శనివారం రేగళ్ల గ్రామంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు బానోత్ ఊక్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కౌన్సిల్ లో ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్ మాట్లాడుతూ దేశానికి తిండి పెడుతున్న, రైతులు తమ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. ఈ దేశానికి వెన్నుముక రైతే. ఈ దేశానికి రారాజు అని పాలక ప్రభుత్వాలు ఎంతో గొప్పలు చెప్పినప్పటికీ, రైతులను ఆదుకోవడంలో పాలక ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు రైతులని మోసం చేస్తూ, వారికి రావాల్సినటువంటి అందాల్సినటువంటి ఇవ్వాల్సినటువంటి,




బెనిఫిట్స్ ఇవ్వడంలో, ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రజల ముందట వాగ్దానం చేసి అధికారం చేపట్టాక, రైతులను మరోసారి మోసం చేసిందన్నారు. ముఖ్యంగా, రైతులకి రుణమాఫీ రెండు లక్షల రూపాయలని ఏకకాలంలో రుణమాఫీ చేసి, కొత్త రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం చేస్తున్న రైతుకు భరోసాని ఇవ్వాల్సిన ప్రభుత్వాలు,ఎలాంటి సహాయ సహకారాలు అందించకుండా నిరాకరిస్తున్న ప్రభుత్వాలు, స్వామినాథన్ సిఫారసు ప్రకారం రైతు పండించిన,పంట పై 50 శాతం అదనంగా ఇచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతు కూలి హక్కుల కోసం కొట్లాడుతున్నటు వంటి అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకెఎంఎస్ ) ని బలోపేతం చేస్తు ఉద్యమలను మరింత ఉదృతం చేయాలి అని తెలిపారు. ఈ జనరల్ కౌన్సిల్ లో ఏఐకెఎంఎస్ నాయకులు ఉప్పరబోయిన రామ్మూర్తి, కొమరం సత్య నారాయణ, ఇఫ్ట్ జిల్లా కార్యదర్శి బానోత్ రాంసింగ్, పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరి సుగుణ, పి వై ఎల్ నాయకుడు పాపారావు, పిడిఎసు జిల్లా ప్రధాన కార్యదర్శి జె .గణేష్ లు ప్రశాంగించారు.జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, నెల్లూరి నాగేశ్వరావు, మంచినీళ్ల భాస్కర్, పెనక రామస్వామి, లక్క, బుచ్చిరాజు, ఉమ, వీరమళ్ళ మల్లయ్య, భూక్య కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరు తో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి

**ప్రకృతి ప్రేమికుడు కే ఎన్ రాజశేఖర్**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధాని మోదీ కోరారు.పర్యావరణం పై అవగాహన కల్పించడానికి ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు 114వ మన్ కి బాత్ కార్యక్రమం లోప్రధాని నరేంద్ర మోడీ అభినందించబడ్డ మొక్కల రాజశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం లో నాలుగు తరముల వారు వరుసగా ఎండి జహా రాభి(80), ముస్తఫా రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు, అమన్, అఫాన్ కి ప్రకృతి హరిత దీక్షను ఇచ్చి చిన్నారుల కి కూడా చిన్నతనం నుంచి పర్యావరణంపై అవగాహన కల్పించారు..

# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు





మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ సంస్కృతి సంప్రాదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ, వైద్య శాఖల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ హాజరై కలెక్టరేట్లోని మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి డిఆర్ఓ బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో ఆనందోత్సహాలతో బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్**



కడ్తాల్, ప్రజాస్ఫూర్తి : కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన ఇస్లావత్ మోతి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే గానుగు మర్ల తండా కు చేరుకొని మోతీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మోతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి మోతి కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శారద పాండు మాజీ వార్డు సభ్యులు శ్రీను, భీమన్, చందు , నాయకులు సూర్య , కిషన్, రవి, మహేష్, చందర్, అంజి, జగన్, దేవుల లక్ష్మణ్ , నవీన్, దేశీయ, బాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రద్దతో రాజపేట మండలం కి సాగునీరు తీసుకురావాలి

* **15 ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి సాగునీరు..,,**
* **మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



రాజాపేట , (ప్రజాస్ఫూర్తి ) : రాజాపేట మండలంలోని జాల కురారం రాజాపేట గ్రామాలకు చెందిన గొల్లపల్లి కృష్ణారెడ్డి జడల శేఖర్ గౌడ్ జూకంటి ఐలయ్య ఇటీవల మరణించగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం వారి కుటుంబాలని పరామర్శించి మనోధైర్యం అందించారు. ఈ సందర్భంగా గ్రామాలలో మాట్లాడుతున్నప్పుడు కురారం జాల రైతులు తమకు నీళ్లు కావాలని, చెరువులకు నీళ్లు వచ్చేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమెను కోరారు. మాజీ విప్ మాట్లాడుతూ ప్రస్తుతం సాగు జలాలు తీసుకురావాలంటే పరిష్కారం ఉన్నదని, గతంలోనే సాగు జలాల కోసం కురారం పాముకుంట మిగతా ప్రాంతాల కోసం పరిష్కారమార్గం వెతకడం జరిగిందని వివరించారు. అప్పటి ఇంజనీర్లు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో మల్లన్న సాగర్ నుంచి వస్తున్న ప్యాకేజ్ 15 కాల్వ ద్వారా గంధ మల్ల కంటే పైన కాలువకు ఒక ఓటి ఇచ్చి 19 కిలోమీటర్ల కాలువ తవ్వితే తప్పకుండా ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చే అవకాశం ఉందన్నారు . దీనికి సంబంధించి డిపిఆర్ సబ్మిట్ చేయడం జరిగిందన్నారు. భూసేకరణ కోసం 12.30 కోట్లు విడుదల చేయించినట్లు రైతులకు కూడా భూసేకరణ డబ్బులు ముట్టినవని,కాలువ పనులు కూడా సుమారు 6 కిలోమీటర్ల పైగా పని పూర్తి అయినదన్నారు.గట్టిగా తలుచుకుంటే కాల్వ తవ్విస్తే తప్పకుండా మల్లన్న సాగర్ ద్వారా నీళ్లు మన ప్రాంతానికి మిగిలిన గ్రామాలకు నీళ్లు అందే అవకాశం ఉందని ఇక్కడున్న నాయకులు చొరవ తీసుకొని చెరువులకు నీళ్లు అందించే విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, భాస్కర్ గౌడ్, వెంకటరామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంతోష్ గౌడ్, బొంగోని ఉప్పలయ్య గజ్జల రాజు బాలస్వామి, కిషన్, రాగిర్ బాలయ్య గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా ఊట్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊట్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం అభిమానుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు అభిమానులు, బస్తి వాసులు పెద్ద ఎత్తున ఆయనను కలిసి శాలువా పుష్పగుచ్చాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేకును చంద్రారెడ్డి కట్ చేసి పలు సేవా కార్యక్రమా లలో పాలుపంచుకున్నారు. తనపై చూపుతున్న అభిమానాన్ని ఎన్నటికీ మరవబోనని ఈ సందర్భంగా చంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.భగవంత రెడ్డి, నరసింహులు ముదిరాజ్, కెవి రాజు ,ధర్మారావు, కొండూరు.వెంకటేష్ ,ఆడెపు ప్రభాకర్ , శ్రీనివాస్ రెడ్డి, మారెళ్ళ శ్రీనివాస్, శ్రీధర్ పటేల్, అనంతరాములు, వెంకటేష్ చారి, , కన్నారావు, వనం ఆంజనేయులు, కిరణ్ కుమార్ ,శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి ,బట్టు నరసింహారెడ్డి , ముత్యం వెంకట్ రెడ్డి, చంద్రయ్య, పాండు గౌడ్, నరసింహులు,, గడ్డం లక్ష్మీనారాయణ ,చారి, ప్రతాపరెడ్డి ,, శంకర్ , మొగుళ్ల కనకా రెడ్డి , దాకురి.తిరుపతిరెడ్డి ,అంకయ్య ,గోపాల్, శంకర్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి, కొండూరు యాదగిరి, సుదర్శన్, గజేంద్ర రెడ్డి , మోహన్ రెడ్డి , కల్పన , సులోచన, లావణ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షిరిడి హిల్స్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : బతుకమ్మ సంబురాలలో భాగంగా శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ లో సగర మహిళా సంఘం , సగర సంఘం , సగర యువజన సంఘం జగద్గిరిగుట్ట వారి ఆధ్వర్యంలో షిరిడి హిల్స్ సగర ఉప్పర సంఘం కార్యాలయం ఆవరణలో బతుకమ్మ పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సగర సంఘం అధ్యక్షులు అస్కానీ కొండయ్య సాగర్ , మహిళా సంఘం అధ్యక్షురాలు గౌని కుసుమ సాగర్ లఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ప్రాంతీయ సగర సంగం మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన సంఘం అధ్యక్షులు అస్కాని కొండయ్య సాగర్ , స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ మోడల రాములు సాగర్ , ప్రధాన కార్యదర్శి అశ్విని, అస్కని శ్రీనివాస్ సాగర్ , స్టీరింగ్ కమిటీ సభ్యులు కె.పి రాములు సాగర్. జి సత్యనారాయణ సాగర్. సిహెచ్ శ్రీనివాస్ సాగర్. గౌరవ సలహాదారులు డి



శ్రీరాములు సాగర్. ఎస్ గంగాధర్ సాగర్, రామకృష్ణ సాగర్ , .కే వెంకటేష్ సాగర్, మహిళా సంఘం గౌరవ సలహాదారులు జి సంజమ్మ సాగర్, మంజుల సాగర్, భారతి సాగర్, తిరుపతమ్మ సాగర్, కోశాధికారి సిహెచ్ జ్యోతి సాగర్ , యువజన సంఘం అధ్యక్షులు మోడల మురళి సాగర్, ప్రధాన కార్యదర్శి చిలుక చంద్రశేఖర్ సాగర్, కోశాధికారి బీసం సంపత్ సాగర్ లు పాల్గొన్నారు. యువజన సంఘం నాయకులు మహిళా సంఘం నాయకురాలు పెద్ద మొత్తంలో పాల్గొని ఈ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# తుంగారం పంచాయతిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ పరిధి చంద్రుగొండ మండలం తుంగారం పంచాయతిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి టీపీసీసీ సభ్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిపై నిర్లక్ష్యం చూపిందని ప్రస్తుత ప్రజాపాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ జెడ్పీటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా ఉన్న వంతెనలు పూర్తి చేయండి

* **ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలం నుండి మిడ్జిల్ వెళ్లే రహదారిలో అసంపూర్తిగా ఉన్న వంతెనల పనులను తొందరగా పూర్తి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆర్ అండ్ బి ఏఈ రవితేజ వంతెనలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ వారం రోజులలో ఈ యొక్క పనులను పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెల్జల్ మాజీ ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్లు, బి నర్సింలు, ఎంఏ అజీజ్ , డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డిగ్రీ కృష్ణ, నాయకులు తుమ్మ నరసింహులు,రవి, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా ద్వారా ఇండ్లు కోల్పోతున్న వారి కోసం అఖిల పక్షం ఏర్పాటు చేయాలి

*** ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కు కోల రవీందర్ ముదిరాజ్ వినతి**

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : హైడ్రా ద్వారా ఇండ్లు కోల్పోతున్న వారి కోసం అఖిల పక్షం ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల ద్వారా పట్టాలు పొంది ఇండ్లు నిర్మించుకున్న వారికి మరో చోట 60 గజాలకు బదులుగా 90 గజాలు, 100 గజాలకు బదులుగా 150 గజాల స్థలం ఇవ్వాలన్నారు. హెచ్ఎండిఎ , జీహెచ్ఎంసీ అనుమతులు పొంది ఇండ్లు నిర్మించుకుని (బ్యాంకు లోన్ పొందిన వారికి ) 100 కు 200 , 200కు 400 గజాల స్థలం ఇవ్వాలన్నారు. స్వంతంగా బఫర్ జోన్, ఎఫ్టీఎల్ లో అక్రమించుకుని ఇండ్లు నిర్మించుకుని యున్న వారికి ఎక్కడ ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలన్నారు. చెరువుల క్రింద వరదలు వచ్చే వంపు ప్రాంతాలలో ఇండ్లు నిర్మించాలంటే గ్రౌండ్ ఫ్లోర్ పూర్తిగా వదిలి కంపౌండ్ వాల్ నిర్మించకుండ మెష్ వేసుకుని వరద నీరు షాఫిగా పోయే విధంగా పైన ఇండ్లు నిర్మించుకునే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. వరద నష్టాన్ని నివారించవచ్చన్నారు. 30, 40 సంవత్సరాలుగా నివాసం ఉంటూ 10, 20 సార్లు ఒకరి నుంచి మరోకరు దస్తావేజులు జరిగాయన్నారు. ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ కోరకు కోట్ల రూపాయాలు చెల్లించారన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, లోపల ఉన్న బఫర్ జోన్లో పట్టాదారులు వందలాది చిన్న సన్న కారు రైతులు 1 , 2 ఎకరాలు సాగు చేస్తూ జీవిస్తున్నారన్నారు. ప్రక్కన లే అవుట్లు వేసి విక్రయాలు జరుగుతున్నాయన్నారు. బఫర్ జోన్ , ఎఫ్టీఎల్ లలో కుటీర పరిశ్రమలు నెలకొల్పి 20, 30 సంవత్సరాల నుంచి వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న యజమాన్యాలకు పారిశ్రామిక వాడలలో స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎత్తరి మారయ్య, శ్రీనివాస్ యాదవ్, బస్వరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





## వెంకటస్వామి ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకం

*** అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ( రెవెన్యూ )**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెంకటస్వామి జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ వెంకటస్వామి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి రమాదేవి, ఎల్ డి ఎం వెంకటరామిరెడ్డి, జిల్లా ఆడిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ రమేష్, డి ఎం ఓ త్రినాథ్ బాబు, శ్రీనివాసరావు ఏటీవో, డి సెక్షన్ సూపరింటెంట్ యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ రమణా రెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ఇటీవల మరణించిన 2000 బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్ రమణారెడ్డి కుటుంబానికి తమ తోటి బ్యాచ్ కానిస్టేబుళ్లు రెండు లక్షల రూపాయలను చెక్కు రూపంలో శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.తమతో పాటు పోలీస్ శాఖలో భర్తీ అయిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటూ ఆర్థికంగా వారికి కొంత సహాయాన్ని అందజేసిన 2000 బ్యాచ్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం మరణించిన కానిస్టేబుల్ రమణారెడ్డి ప్రస్తుత కుటుంబ పరిస్థితులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు 2000 బ్యాచ్ నకు చెందిన సుమారు 15 మంది కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ శంబీపూర్ కృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్: బిఆర్ఎస్ యూత్ నాయకులు, కౌన్సిలర్ శంబీపూర్ కృష్ణ జన్మదినం సందర్భంగా బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు మల్లారెడ్డి, వీరేష్, రమేష్ రెడ్డి, ప్రభు వున్నారు.

## వైభవోపేతంగా కలెక్టరేట్‌లో పూల పండుగ బతుకమ్మ

- **ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
- **ఆట పాటలతో కలెక్టరేట్‌లో సందడి**



ప్రజాస్ఫూర్తి, సిరిసిల్ల : వైభవోపేతంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో పూల పండుగ బతుకమ్మ జరిగాయి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు సందడిని నింపాయి. వేడుకలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకుముందు ఆయా డిపార్ట్మెంట్ ల మహిళా అధికారులు, ఉద్యోగినులు, సిబ్బంది రంగురంగుల పువ్వులతో బతుకమ్మను తీర్చిదిద్దారు. అనంతరం చిత్తు.. చిత్తులా బొమ్మ.. ఒక్కేసి పువ్వేసి చందమామ పాటలకు ఆడి పాడారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మహిళా అధికారులు, ఉద్యోగిలు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు.

## బస్తీ అభివృద్ధిని చూసి మరో మారు ఆశీర్వదించండి

*** ఊట్ల చంద్రారెడ్డి**

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : పాపిరెడ్డి నగర్ బస్తీలో జరుగుతున్న అభివృద్ధి ని గుర్తించి త్వరలో జరగబోయే సంక్షేమ సంఘం ఎన్నికల్లో మరోమారు తనను ఆశీర్వదించి అధ్యక్షుడి గా ఎన్నుకోవాలని ఊట్ల చంద్రారెడ్డి బస్తి వాసులను విజ్ఞప్తి చేశారు. శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలో ని కమిటీ హాల్ లో అడక్ కమిటీ సభ్యులకు శుక్రవారం అధ్యక్ష పదవికి సంబందించిన నామినేషన్ పత్రాలతో పాటుగా ఎన్నికల రుసుము రూ. 15 వేలు అందజేసి అభ్యర్థిగా పోటీలో నిలిచారు. గత కొన్నేళ్లుగా తనను అధ్యక్షునిగా గెలిపిస్తూ అండగా నిలబడుతున్న బస్తి వాసులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో సైతం అధ్యక్షునిగా పోటీచేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే బస్తీని మరింత అభివృద్ధి చేసిచూపిస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్.భగవంత రెడ్డి, నరసింహులు ముదిరాజ్ , కెవి రాజు ,ధర్మారావు, కొండూరు.వెంకటేష్ , ఆడెపు ప్రభాకర్ , శ్రీనివాస్ రెడ్డి , మారెళ్ళ శ్రీనివాస్, శ్రీధర్ పటేల్, అనంతరాములు, వెంకటేష్ చారి, , కన్నారావు, వనం ఆంజనేయులు, కిరణ్ కుమార్ ,శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి ,బట్టు నరసింహారెడ్డి , కొండూరు యాదగిరి, ముత్యం వెంకట్ రెడ్డి, చంద్రయ్య, పాండు గౌడ్, నరసింహులు, గడ్డం లక్ష్మీనారాయణ ,చారి, ప్రతాపరెడ్డి ,శంకర్ , మొగుళ్ల కనకా రెడ్డి , దాకూరి తిరుపతి రెడ్డి , అంకయ్య , గోపాల్ రెడ్డి, సుదర్శన్, గజేందర్ రెడ్డి , మోహన్ రెడ్డి, కల్పన ,సులోచన, లావణ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సిరిసిల్ల : మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వెంకటస్వామి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించిన వెంకట స్వామి పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు.

## బిఆర్ఎస్ భవన్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : బతుకమ్మ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ భవన్ లో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, గొంగిడి సునీత, వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, తోటి కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ ఇంత గొప్పగా ఆడుతున్నారంటే దానికి కారణం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అని అన్నారు. ఉద్యమం అప్పటి నుంచి కూడా ఈ బతుకమ్మని తెలంగాణ అంతట ఉన్న ప్రజలకి వివరించి మేలుకొలుపి ఈరోజు తెలంగాణలో కాకుండా ప్రపంచ స్థాయిలో బతుకమ్మని తీసుకపోవడంలో కవిత కే సాధ్యమైందన్నారు. కొన్ని పరిస్థితుల వలన ఆరోగ్యం సరిగా లేక వేడుక రాలేకపోయినందుకు మేమందరం కూడా ఎంతో బాధపడుతున్నామన్నారు. రాబోయే బతుకమ్మ వేడుకలలో ఆరోగ్యం సహకరించి పాల్గొంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి రెడ్డి, స్వప్న, శైలజ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న శంబీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ జన్మదినం సందర్భంగా శనివారం సంగారెడ్డి లోని వైకుంతపురంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆయన అభిమానులు,పాల్గొన్నారు.

## మాధవి వెంకటేశ్వర్ రావు దంపతులు సేవలు ఎనలేనివి



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: నిరుపేద కుటుంబాలకు గూడెం వాస్తవ్యులు చిట్నేని మాధవి వెంకటేశ్వర్ రావు దంపతులు అండగా నిలుస్తున్నారని, వారి సేవలు ఎనలేనివని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ కొనియాడారు. ముస్తాబాద్ మండలంలోని చీకోడు గ్రామంలో మాధవి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ మహిళా సిబ్బందికి పట్టు చీరలు, గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన అమృత్తోజ్ రఘు మంజుల దంపతుల పిల్లలకు యశ్వంత్, గాయత్రిలకు రెండు జతల బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అన్ని వేళలా మాధవి వెంకటేశ్వర్ రావు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమృతోజు సత్యనారాయణ, రాగి బిక్షపతి యాదవ్, పోగుల ఎల్లారెడ్డి, అస రంజిత్, కాంపెల్లి లహరి, పిట్ల పద్మ, ఆరేపల్లి కనకవ్వ తదితరులున్నారు.

## కాటమయ్య రక్ష కిట్ లను పంపిణి చేసిన ఎమ్మెల్యే

*** కల్లు గీత కార్మికుల అభివృద్ధి కి కృషి చేస్తా:వివేకానంద**

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : కల్లుగీతనే కులవృత్తిగా నమ్ముకొని జీవిస్తున్న కార్మికుల అభివృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించిందని అందులో భాగంగానే "కాటమయ్య రక్ష" కిట్లను అందజేస్తున్నామన్నామని ఎమ్మెల్యే కే. పి వివేకానంద అన్నాడు.శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ మండలానికి చెందిన 10 మంది, బాచుపల్లి మండలానికి చెందిన ఇద్దరికి, దుండిగల్ మండలానికి చెందిన ఇద్దరు చొప్పున మొత్తం 14 మంది కల్లు గీత కార్మికులకు జిల్లా ఎక్సైజ్ శాఖ ద్వారా మంజూరైన "కాటమయ్య కిట్" లను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికులు రక్షణ కవచాలను తప్పనిసరిగా వినియోగించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ యాదయ్య, ఎస్సై రవి రాథోడ్, బీసీ కార్పొరేషన్ అధికారులు పి.రాజేశ్వర్, మొహీద్ ఖాన్, కమల్ దాస్, పి. శ్రీనివాస్, గౌడ సంక్షేమ సంఘం సభ్యులు నరేందర్ గౌడ్, ఎ. సంతోష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కృష్ణా గౌడ్, సురేష్ గౌడ్, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయితీ వర్కర్ అంజయ్య మృతి



ప్రజాస్ఫూర్తి, నాగారం:నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ మల్టిపర్పస్ వర్కర్ భూతం అంజయ్య(51) శనివారం అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీడీవో ధారా శ్రీనివాస్ మృతుడి కుటుంబాన్ని సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల పరామర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దహన సంస్కార కార్యక్రమం కోసం గ్రామపంచాయతీ నిధుల నుండి 10 వేల రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆమె వెంట రాష్ట్ర కరోబారు సంఘం ప్రధాన కార్యదర్శి చోలేటి శ్రీనివాస్ చారి, పంచాయతీ కార్యదర్శి జలగం అంబేద్కర్, తదితర సిబ్బంది ఉన్నారు..

# ఆపన్న హస్తం అందించిన రవిసింగ్

* **దివ్యాంగుడి కుటుంబానికి సరుకుల అందజేత:**

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్ప 34వ బ్లాక్ లో నివాసముండే ఎం. శ్రీకాంత్ అనే దివ్యంగుడి కుటుంబం చాలా కష్టాల్లో ఉందని, సోషల్ మీడియా ద్వారా వారి పరిస్థితి తెలుసుకుని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ మానవతా దృక్పథం తో ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర



సరుకులు పంపిణీ చేసాడు.ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ కార్మికులకే కాకుండా పేద కుటుంబాలకు వికలాంగులకు చేయూతనిచ్చేందుకు తన వంతు నేను కృషి చేస్తానని అన్నాడు. అదేవిదంగా మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలని ప్రతి ఒక్కరు తమ వంతు మీరు కృషి చేసి సహృదయంతో ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# పక్కాగా డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో వివరాలు సేకరించాలి

*** అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

ప్రజాస్ఫూర్తి, సిరిసిల్ల : పక్కాగా డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో అన్ని కుటుంబాల వివరాలు సేకరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. డిజిటల్ ఫ్యామిలీ సర్వే పైలట్ ప్రాజెక్టులో భాగంగా వేములవాడ రూరల్ మండలం బొల్లారం



గ్రామంలో కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది చేస్తున్న సర్వే, తీసుకుంటున్న పత్రాలు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన జనన, మరణ వివరాలు, ఫోటోలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహశీల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అరాచక ఆంధ్రప్రదేశ్‌గా మారింది

- **మహిళలపై అగాయిత్యాలు పెరిగిపోతున్నాయ్**
- **వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కల్యాణి**



**ఏపీబ్యూరో** : కూటమి ప్రభుత్వ పాలనలో ఏపీ అరాచక ఆంధ్రప్రదేశ్‌గా మారిందని వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కల్యాణి అన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు మహిళలపై హత్యలు, లైంగిక దాడులు పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆమె విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో మహిళలు శవాలై తేలుతున్నాయన్నారు. పుంగనూరులో అంజుమ్ అనే బాలిక హత్యకు గురైందని, ఇంతవరకు దోషులను పట్టుకోలేద న్నారు. సీఎం చంద్రబాబు ఎందుకు బాలిక కుటుంబాన్ని పరామ ర్శించలేదన్నారు. చంద్రబాబు పాలనలో చిత్తు కాగితానికి ఉన్న విలువ మహిళకు లేదా?. అని ప్రశ్నించారు. హోంమంత్రి అనితా నియోజకవర్గంలో మహిళను వివస్త్రను చేసి టీడీపీ నాయకులు దాడి చేశారని, ఆడ పిల్లల రక్షణ కోసం కూటమి ప్రభుత్వం ఏం చేసిందని, ఐదు నెలల చిన్న పిల్లలపై కూడా లైంగికదాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళ లపై జరుగుతున్న హత్యలు, లైంగికదాడులపై డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎందుకు ప్రశ్నించలేదని కల్యాణి నిలదీశారు.

# కోర్టు తిడుతున్నా దుష్ప్రచారమేనా

**సీఎం చంద్రబాబుపై జగన్ ఆగ్రహం**

**ఏపీ బ్యూరో** : తిరుమల లడ్డూ వ్యవహారంలో సీఎం చంద్రబాబు తీరుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు జగన్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. ఇటీవల సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత కూడా చంద్రబాబులో ఏమాత్రం మార్పు రావడం లేదని మండిపడ్డా రు. పవిత్రమైన లడ్డూ ప్రసాదంపై రాజకీయాలు చేస్తున్నారంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుకు లడ్డూ వ్యవహారంలో కోర్టు మొట్టికాయలు వేస్తూ తీర్పునిచ్చిన కూడా ఆ తీర్పును వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. సీఎం చం ద్రబాబు చేసిన తప్పులను కోర్టు ఎత్తి చూపుతుంటే, ప్రభుత్వం తరపు లాయర్‌ను నిలదీస్తుంటే కోర్టు తనకు అక్షింతలు వేసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. తిరుమల లడ్డూ వ్య వహారానికి సంబంధించి టీడీపీ అధికారిక ఎక్స్ ఖాతాలో చేసిన ఓ పోస్టును జగన్ ప్రస్తావించారు. తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని చెప్పారని తెలిపారు. తప్పు జరిగిందని తెలిసినా, దేవుడి పట్ల ఇంత దారుణంగా వ్యవహరించినా చం ద్రబాబులో కనీస పశ్చాత్తాపం కనిపించడం లేదని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు అబద్ధం మీద అబద్ధాలను చెప్పుకుం టూ పోతున్నారని మండిపడ్డారు. మనిషి అన్నాక కొద్దిగానైనా దేవుడంటే భయం, భక్తి ఉండాలని ఘాటుగా విమర్శించారు. ఇంత దారుణంగా సుప్రీం కోర్టు వ్యాఖ్యల్ని వక్రీకరణ చేయడం దారుణమన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సీఎం చంద్ర బాబు వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసినా, అబద్ధపు ప్రచారా లతో లడ్డూ ప్రసాదం వ్యవహారాన్ని రాజకీయం చేస్తున్నారని పేర్కొన్నారు.



# పెండింగ్ జీతాల కోసం రోడ్డెక్కిన కార్మికులు

**డిప్యూటీ సీఎం పవన్ స్పందించాలని డిమాండ్**

**ఏపీ బ్యూరో** : 16 నెలలుగా తమకు జీతాలు అందడం లేదని, డిప్యూటీ సీఎం పవన్ తమ సమస్యపై స్పందించి పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని కార్మికులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్ర వరంలోని శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సప్లయి మెయింటినెన్స్ కార్మికులు శనివారం నిరసన తెలిపారు. తమకు పెండింగ్‌లో ఉన్న 16 నెలల జీతం చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ నిరసనల్లో భాగంగా శనివారం గ్రామీణ నీటి పారుదల శాఖ కార్యాలయం ఎదుట అర్ధన గ్న ప్రదర్శన చేపట్టారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంబంధిత మంత్రిగా జోక్యం చేసుకోవాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు తమకు జీతాలు ఇవ్వడం లేదని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని కార్మి కులు వాపోయారు. పండుగ పూట కూడా సంతోషంగా గడపలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు కాంట్రాక్టులకు రాక తమ జీతాలు నిలుపుదల చేయడంతో ఆందోళనలు చేస్తున్నట్లు వెల్లడించారు.



# ఆలయ పవిత్రత కాపాడాలి

- **తిరుమల కొండపై గోవింద నామస్మరణ వినిపించాలి**
- **అధికారులను ఆదేశించిన ఏపీ సీఎం చంద్రబాబు**
- **పద్మావతి అతిథిగృహంలో సమీక్ష**



**తిరుమల** : తిరుమల ఆలయ పవిత్రతను కాపాడేలా అధికారులు పనిచేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. తిరుమలలో రెండోరోజు చంద్రబాబు పర్యటన కొ నసాగుతోంది. అత్యాధునిక వకుళామాత సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ఆయన మంత్రి ఆనంతో కలిసి ప్రారంభించారు. అనంతరం పద్మావతి అతిథిగృహంలో ముఖ్యమంత్రి బాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట విని పించకూడదన్నారు. ప్రశాంతతకు ఎక్కడా భంగం కలగకూడ దని, ఏ విషయంలోనూ రాజీ పడొద్దన్నారు. భవిష్యత్ నీటి అవ సరాలకు ముందస్తు ప్రణాళిక చాలా అవసరమన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతానికి పైగా పెంచాలని, అటవీ సంరక్షణ, అడవుల విస్తరణకు ప్రణాళికతో పని చేయాలన్నారు. ప్రసాదాల నాణ్యత ఎల్లప్పుడూ కొనసాగాలని, మరింత మెరుగ పడాలని సూచించారు. తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని, ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండాలని, ఆర్భాటం, అనవసర వ్యయం వద్దన్నారు. భక్తుల పట్ల టీటీడీ సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని, దేశవిదేశాల నుంచి ఇక్కడికి వచ్చేవారిని గౌరవించుకోవాలని, స్విమ్స్ సేవలు కూడా మెరుగుపడాలని చంద్రబాబు తెలిపారు. కాగా, బయో డైవర్సిటీ పరిరక్షణకు తీ సుకుంటున్న చర్యలపై సీఎం చంద్రబాబు వివరాలు అడిగి తెలు సుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై ప్రశ్నించారు. ప్రతి భక్తుడు అభిప్రాయాలు చెప్పే అవకాశాలు కల్పించాలన్నారు. వారి సూచనల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని ఆదేశించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని ఆలయాల్లో ఇది అనుసరించాలని ఆదేశించా రు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలన్నారు.

**రూ.13.40 కోట్లతో నూతన వంటశాల ప్రారంభం**

తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. 1.25 లక్షల మందికి ఈ వంటశాల ద్వారా అన్నప్రసాదాన్ని అందిం చవచ్చన్నారు. దీనికి 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని చేయగల సామర్థ్యం ఉందన్నారు.వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో 3 లక్షల మందికి అన్న ప్రసాదాన్ని అందించవచ్చని చెప్పారు. ఎన్టీఆర్ హయాంలో తి రుమలలో అన్నదానం ప్రారంభమైందని, ఏ ప్రాంతంలోలేని విధంగా శ్రీవారి సన్నిధిలో భారీగా అన్నదాన కార్యక్రమం జరు గుతోందన్నారు. శ్రీవారి అన్నప్రసాదాలు, లడ్డూ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. తిరుమల లడ్డును ప్రపంచంలో ఎవరూ, ఎక్కడా తయారు చేయలేరని తెలిపారు. దీనికి పేటెంట్ కూడా ఉందని, శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ఎంతో ప్రత్యేకత ఉందని చెప్పారు.

# ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ల బాధ్యతల స్వీకరణ

**ఏపీబ్యూరో** : ఇటీవల ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొత్తం 20 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. ఇందులో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ల నారాయణ నియమితులయ్యారు. శనివారం ఆయన ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీరించారు. ఈ సందర్భంగా మంత్రులు అనగాని సత్యప్ర సాద్, కొల్లు రవీంద్రతో పాటు పలువురు టీడీపీ నేతలు కొనకళ్లను సత్కరించి అభినందనలు తెలిపారు. కొనకళ్ల గతంలో రెండుసార్లు మచిలీపట్నం ఎంపీగా పనిచేశారు. అయితే, ఈసారి ఎన్నికల్లో జనసేన, బీజేపీతో పొత్తు కారణంగా టీడీపీ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. జనసేన అభ్యర్థికి ఇక్కడి ఎంపీ సీటు దక్కింది. దాంతో అధిష్ఠానం ఆయనను తాజాగా ఆర్టీసీ చైర్మన్‌గా నియమించింది. ఇక మొత్తం 20 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించిన కూటమి ప్రభుత్వం ఒక కార్పొరేషన్‌కు వైస్ చైర్మన్, వివిధ కార్పొరేషన్లకు సభ్యులను ప్రకటించింది. ఇందులో జనసేన నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఒకరికి, టీడీపీ నుంచి 16 మందికి అవకాశం దక్కింది.



# మావోల ఎన్‌కౌంటర్‌పై సుప్రీం జడ్జితో విచారించండి

**ఏపీ పౌరహక్కుల సంఘం డిమాండ్**

**ఏపీ బ్యూరో** : ఛత్తీస్‌గఢ్ లో శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్ పై ఏపీ పౌర హక్కుల సంఘం స్పందించింది. ఈ ఎన్ కౌంటర్‌పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఎన్ కౌంటర్‌లో చని పోయిన మృతుల ఫొటోలు, వివరాలను స్పష్టంగా విడుదల చేయాలని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని కోరింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ్‌పూర్ జిల్లా ఓర్చా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న సమాచా రంతో దంతేవాడ, నారాయణపూర్ జిల్లాల పోలీసులు, భద్రతా బలగాలు శుక్రవా రం సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 36 మంది మావోయిస్టుల మృతి చెందారు.



# ఎంజీఆర్‌పై పవన్ ప్రశంసలు

- **అన్నాడీఎంకే (ఏఐఏడీఎంకే) పార్టీ ఏర్పాటై ఈ నెల 17తో 53 ఏళ్లు పూర్తి**
- **ఎంజీఆర్ అభిమానులకు ఏపీ డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు**



**ఏపీబ్యూరో** : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమిళనాడు మాజీ సీఎం, నటుడు ఎంజీ ఆర్‌పై ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా అన్నాడీఎంకే (ఏఐఏడీఎంకే) పార్టీ ఏర్పాటై ఈ నెల 17తో 53 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఆ పార్టీ వ్యవస్థాపకుడు ఎంజీఆర్ అభిమానులకు శుభాకాం క్షలు తెలిపారు. అలాగే ఎంజీఆర్‌పై ప్రశంసలు కురి పించారు. 'చిన్నప్పుడు చెన్నైలో ఉన్న సమయంలోనే పురచ్చి తలైవర్, ఎంజీఆర్ పట్ల ప్రేమ, అభిమానం నాలో అంతర్భాగంగా ఉన్నాయి. ఆ ప్రేమాభిమానా లు ఇప్పటికీ చెక్కుచెదరకుండా అలాగే ఉన్నాయి. రాబోయే అన్నాడీఎంకే 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పురచ్చి తలైవర్ ఆరాధకులు, అభిమా నులందరికీ నా శుభాకాంక్షలు. మైలాపూర్‌లో చదు వుతున్నప్పుడు మా తమిళ భాషా ఉపాధ్యాయుడి ద్వారా పురచ్చి తలైవర్ గురించి నేను మొదటిసారిగా తెలుసుకున్నాను. పరోపకారం, దయాగుణం, నిష్క పటత్వం, తన ప్రజల పట్ల శ్రద్ధ ఈ నాలుగు విషయా లను కలిగి ఉన్న రాజులా ఆయన వెలుగొందారు' అని పవన్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. కాగా, ఈ ట్వీట్ పవన్‌ను వ్యతిరేకిస్తున్న తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి చెక్ పెట్టేలా, ఏఐఏడీఎంకేకి దగ్గరయ్యేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రా యపడుతున్నారు. సనాతన ధర్మం విషయంలో డీఎంకే నేత, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయని ధి స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను తిరుమలలో నిర్వహించిన వారాహి డిక్లరేషన్ సభలో పవన్ తిప్పికొట్టిన విషయం తెలిసిందే. దాంతో జనసేనా ని లక్ష్యంగా డీఎంకే పార్టీ సోషల్ మీడియా వింగ్ పాత వీడియోలను పోస్ట్ చేస్తూ ట్రోల్ చేయడం మొదలెట్టింది. అంతటితో ఆగకుండా ఉదయనిధి అనుచరులు ఈ వివాదంలోకి చిరంజీవిని లాగారు. 'మీ సోదరుడిని ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకోమ ని చెప్పండి'అంటూ చిరును ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దానికి కౌంట ర్‌గానే పవన్ కల్యాణ్ ఇప్పుడీ ట్వీట్ చేసి ఉంటారని సమాచారం. ఇప్పుడు డీఎంకే వారు జనసేనానిపై ఏ వ్యాఖ్యలు చేసినా జనసేన శ్రేణులతో పాటు ఏఐ ఏడీఎంకే వారు కూడా పవన్‌కు మద్దతుగా నిలిచే అవకాశం ఉంది.

# చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్**

**చింతలపూడి** : చట్టా లపై అవగాహన కలిగి ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సీహెచ్ పురుషోత్తం కుమార్ అన్నారు. శనివారం చింతలపూడి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విధాన్ సే సమాధాన్ మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహిళల హక్కులు, వరకట్న వేధింపులు, మానవ అక్రమ రవాణా, దాడులు, ఆస్తి హక్కు తదితర చట్టాలపై న్యాయవాదులు అవగాహన కల్పించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ మాట్లా డుతూ... మహిళల రక్షణకు ఎన్నో చట్టాలున్నాయని, ప్రతి మహిళా వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళలకు అన్యాయం జరిగితే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సలహాలు ఇవ్వడంతో పాటు న్యాయవాదిని కూడా



ఉచితంగానే ఏర్పాటు చేస్తారన్నారు. గృహహింస, మనో వర్తి కేసులు ఎక్కువగా వింటున్నామని, మహిళలు వాటి గురించి పూర్తిగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం చింతలపూడి సబ్ జైల్ ను సందర్శించారు. సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్, డీఎస్ పీయూ రవిచంద్ర, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, నగర పంచాయతీ కమిషనర్ పావని, ఐసీడీఎస్ పీవో మాధవి, సోషల్ వర్కర్ ఎండీ అక్బర్ అలీ, సీఐ రవీంద్ర నాయక్, సబ్ జైల్ సూపరింటెండెం ట్ కృపానందం తదితరులు పాల్గొన్నారు.



# ఎండతో ఆరోగ్యానికి అండ





శరీర ఆరోగ్యానికి విటమిన్లు చాలా అవసరం. వాటిని పొందాలంటే రకరకాల ఆహారపదార్థాలు తినాలి. అయితే, విటమిన్ –డి మాత్రం ఆహారంలోనే కాదు.. ఉచితంగా కూడా లభిస్తుంది. ఉదయం పూట సూర్యరశ్మి నుంచి డి – విటమిన్ పొందొచ్చని అందరికీ తెలుసు. కానీ, ఉచితంగా వచ్చే ఆ విటమిన్ కూడా సరిగా సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు చాలామంది. ప్రస్తుత రోజుల్లో చూస్తే.. సూర్యుడి బారి నుంచి తప్పించుకోవాలనే చూస్తున్నారే తప్ప.. అందువల్ల జరిగే ప్రయోజనం గురించి ఆలోచన చేయట్లేదు. ఇలా నిర్లక్ష్యం చేస్తే.. డి – విటమిన్ లోపిస్తుంది. దానివల్ల చాలా అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ఈ అంశం గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే ఇది చదివేయండి.

విటమిన్– డి ఎముకల్ని దృఢంగా ఉంచుతుంది. కొన్ని క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుంది. ఇన్ని లాభాలున్నా భారతీయులకు మాత్రం డి – విటమిన్ లోపం ఉంటోందని స్టడీలో తేలింది. ప్రతి నలుగురిలో ముగ్గురికి విటమిన్–డి లోపం ఉంటోంది. పోయినేడాది ఓ సర్వేలో దాదాపు 76 శాతం మంది విటమిన్–డి లోపంతో బాధపడుతున్నారని తేలింది. అందులో ముఖ్యంగా 25 ఏళ్ల కంటే తక్కువ వయసున్న వాళ్లేనట.

## డిప్రెషన్ డి కారణమా?

ఇటీవల జరిగిన ఓ అధ్యయనం ప్రకారం విటమిన్ – డి లోపం డిప్రెషన్ కు దారి తీస్తుందట. డిప్రెషన్‌తో బాధపడుతున్న వ్యక్తుల రక్తంలో విటమిన్ – డి తక్కువగా కలిగి ఉంటారని పరిశోధనలో తేలింది. విటమిన్ – డి అందిన తర్వాత వారి మానసిక స్థితిలో మెరుగుపడిందని ఈ అధ్యయనం తెలిపింది. ఫంక్షనల్ న్యూట్రిషనిస్ట్ ముగ్ధ ప్రధాన్,సీఈఓ, స్థాపకుడు, ఐత్రైవ్ ప్రకారం, డిప్రెషన్ లో ఉన్న వారి పరిస్థితిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సాధారణంగా డిప్రెషన్ కు అనేక కారణాలున్నప్పటికీ విటమిన్ డి లోపం వల్ల అది ధీర్ఘ కాలంలో తీవ్రమైన సమస్యగా మారే ప్రమాదం ఉంది. గర్భధారణ సమయంలో విటమిన్ డి స్థాయిలు తక్కువ ఉండడం.. ప్రసవానంతరం ఎదురయ్యే పరిస్థితులతో ముడిపడి ఉండవచ్చని స్టడీలు చెప్తున్నాయి. ఇది ప్రసవం తర్వాత కొన్ని వారాలు లేదా నెలల వరకు ఆ తల్లులను ప్రభావితం చేస్తుంది. విటమిన్ డి లోపం దీర్ఘకాలిక వెన్నుపాము గాయాలు, స్ట్రోక్, మల్టిపుల్ స్క్లెరోసిస్ కు దారి తీయవచ్చు. ఇది వివిధ మానసిక ఆరోగ్య పరిస్థితులపైనా ప్రభావం చూపుతుంది.

## కాసేపు ఎండలో...

**సూర్యరశ్మి నుంచి మన శరీరానికి అధిక మొత్తంలో విటమిన్ 'డి' అందుతుంది. దానివల్ల ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే నాడీ, కండరాల ఆరోగ్యానికి అవసరం. అంతేకాదు.. రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. కాబట్టి రోజూ ఉదయాన్నేసూర్యకాంతిలో కనీసం పదిహేను నిమిషాలైనా నిలబడమని నిపుణుల మరీ మరీ చెప్తున్నారు. ఆ విటమిన్ పొందడానికి ఏవేవో ప్రయత్నాలు చేయక్కర్లేదు. సరైన ఫుడ్, సన్‌లైట్ ద్వారా తెచ్చుకుంటే సరిపోతుంది. లేదా డాక్టర్ సలహా మేరకు సప్లిమెంట్స్ కూడా తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, అంతదాకా ఎందుకులే అనుకుంటే.. పైన చెప్పినట్టు ఫాలో అయిపోవచ్చు.**

## ఈ సమస్యలన్నీ లోపం వల్లే..

ఒకవేళ ఈ విటమిన్ లోపిస్తే కండరాల బలహీనత, కీళ్ల నొప్పులు, అలసట, ఆందోళన, ఒత్తిడి, జుట్టు రాలడం, దీర్ఘకాలిక జీర్ణ సంబంధిత సమస్యలు.. వంటివి వచ్చే అవకాశం ఉంది. అలాగే చిరాకుగా ఉంటుంది. శక్తిని కోల్పోయినట్లు అనిపిస్తుంది. వీటితో పాటు ఒళ్లు నొప్పులు, చర్మం పొడిబారడం, దురదగా అనిపించడం, జుట్టు రాలి పోయే సమస్యలు తలెత్తుతాయి. ఇమ్యూనిటీ తగ్గుతుంది. ఫలితంగా జలుబు, దగ్గు,జ్వరం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయి. నిద్రలేమికి ఇది కూడా ఒక కారణం. డి – విటమిన్ లోపం ఉన్న వారు పదే పదే అనారోగ్యం బారిన పడుతుంటారు. విటమిన్ డి స్థాయిలు మానసిక ఆరోగ్యంపైనా తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అంతేకాదు..కొన్ని రకాల క్యాన్సర్‌లకు కూడా కారణమవుతుంది. దీర్ఘకాలిక వ్యాధులైన అధిక రక్తపోటు, గ్లూకోజ్ స్థాయిల నియంత్రణ, గుండె జబ్బులు, అతిసారం, మూత్రాశయ సమస్యలు, ఏకాగ్రత లేకపోవడం కారణంగా సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.



## ఈ ఫుడ్ తీసుకోవాలి

* ఆవు పాలలో విటమిన్ 'డి' ఎక్కువగా ఉంటుంది. రోజుకు ఒక గ్లాసు ఆవు పాలు తాగడం వల్ల రోజుకి 20 శాతం ఈ విటమిన్ శరీరానికి అందుతుంది.
* పెరుగులో కూడా ప్రొటీన్లతో పాటు 'డి' విటమిన్ ఎక్కువగా ఉంటుంది. కాకపోతే బయటి నుంచి తెచ్చుకోకుండా ఇంట్లోనే పెరుగు తయారుచేసుకుని తీసుకోవడం బెటర్.
* పుట్టగొడుగులు ఎండలోనే పెరుగుతాయి. కాబట్టి వీటిలో విటమిన్ 'డి' స్థాయిలు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. దీంతో పాటు బి1, బి2, బి5, కాపర్.. వంటి పోషకాలు కూడా పుట్టగొడుగుల్లో అధికంగా ఉంటాయి.
* కమలాఫలంలో విటమిన్ సి, డిలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇమ్యూనిటీని పెంచుతాయి.
* విటమిన్ 'డి' అధికంగా లభించే పదార్థాల్లో ఓట్స్ కూడా ఒకటి.
* గుడ్డు పచ్చసొనలో విటమిన్ 'డి' తో పాటు ప్రొటీన్లు, కొవ్వులు కూడా ఎక్కువగానే ఉంటాయి. కాబట్టి రోజుకు ఒక పచ్చసొన కంటే ఎక్కువ తీసుకోకూడదట!
* చేపల్లోనూ విటమిన్ 'డి' స్థాయిలు ఎక్కువే. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం, ప్రొటీన్లు, ఫాస్ఫరస్.. వంటి పోషకాలు సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తాయి.

# మాన్‌సూన్ వెడ్డింగ్‌కి.. ఈ చీరలు బెటర్

వేడుకలకు సీజన్‌తో పనేముంది? ఎప్పుడైనా ఏదో ఒక వేడుక జరుగుతూనే ఉంటుంది. కానీ, వాటికి వెళ్లాలంటే మాత్రం ఎలాంటి బట్టలు వేసుకోవాలి? అనేది పెద్ద ప్రశ్న. ఎందుకంటే అన్నికాలాలకు ఒకేలాంటి బట్టలు వేసుకోవడం కష్టమైన పని. కాలానుగుణంగా ధరిస్తేనే కంఫర్ట్‌గా ఉంటుంది. మామూలుగా వేడుకలకు వెళ్లే వాళ్లు, ముఖ్యంగా పెండ్లిళ్లకు వెళ్లేవాళ్లు పట్టుచీరలకే ఓటేస్తారు. మరి వానాకాలంలో ఎలాంటి చీరలు కట్టుకుంటే బెటర్ అంటే.. పట్టుచీరలు కష్టం. కాస్త తడిచినా అసౌకర్యంగా ఉంటుంది. కాబట్టి సరైన దుస్తులు వేసుకుంటే ఆ సౌకర్యమే వేరు. అవేంటో తెలుసుకుందాం.





షిఫాన్... చాలా తేలికగా, కాస్త పలుచగా ఉండే ఫ్యాబ్రిక్. మెత్తగా, లైట్ వెయిట్‌తో ప్రత్యేకంగా, చూడటానికి హుందాగా ఉంటుంది. డ్రెస్సులు, స్కర్టులకు ఈ క్లాత్ చాలా బాగా సెట్ అవుతుంది. దాంట్లో చాలా రంగులు, ప్యాటర్న్స్ ఉంటాయి.

కాటన్... ఒక సాంప్రదాయ, క్లాసిక్ ఫ్యాబ్రిక్. ఇది కూడా చాలా తేలికగా, సౌకర్యంగా ఉంటుంది. డ్రెస్సులు, సూట్లకు కూడా బాగుంటుంది. కాటన్‌లో చాలా రకాల అల్లికలుంటాయి. వేడిని, తేమని తట్టుకుంటాయి.

లినెన్... ఇది కాటన్ లాగే తేమను బాగా పీల్చుకుంటుంది. ఇది స్టైలిష్ లుక్ ఇస్తుంది. చీర కట్టుకున్నా, డ్రెస్ అయినా బాగుంటుంది.ఇది చూడటానికి చాలా రిచ్ గా కనిపిస్తుంది. అలాగే సౌకర్యంగానూ ఉంటుంది. రేయాన్ ఫ్యాబ్రిక్ కూడా స్టైలిష్ గా ఉంటుంది.

# ఆహారాన్ని గొడుగుతో కప్పేద్దాం!



'ఫుడ్ కవర్'... మీల్స్, టీ, స్నాక్స్ ఏ ఫుడ్ అయినా తినగా మిగిలిపోతే.. దాన్ని అలానే వదిలేయలేం కదా. మూతతో, క్లాత్‌తో కవర్ చేస్తుంటాం. కానీ, ఒక్కోసారి అలా కవర్ చేయడం వల్ల గాలి ఆడక అవి పాడైపోతాయి. అలాగని కవర్ చేయకపోతే.. ఈగలు ముసురుతుంటాయి. ఆ ఆహారాన్ని తినలేం కదా! ఈ సమస్యకు చెక్ పెట్టేందుకే ఈ ఫుడ్ కవర్లు. చూడ్డానికి గొడుగులా ఉన్న ఈ ఫుడ్ కవర్.. వాడడం చాలా తేలిక. గొడుగును వాడినట్టే వాడితే సరి. డైనింగ్ టేబుల్ మీద, ఫ్లోర్ మీద ఎక్కడైనా దీన్నిపెట్టొచ్చు. ఒకవేళ మాసిపోయినా కూడా శుభ్రపరచడం ఈజీనే. పైగా మడిచే సౌకర్యం ఉంటుంది. కాబట్టి వెకేషన్లకు వెళ్లినా వెంట తీసుకెళ్లొచ్చు.

## రానున్న కాలంలో పెరగనున్న సిమెంట్ ధరలు



**న్యూఢిల్లీ:** 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం సిమెంట్ డిమాండ్ 5 శాతం పెరుగుతుందని, రాబోయే నెలల్లో కంపెనీలు మరికొన్ని సార్లు సిమెంట్ ధరలను పెంచే అవకాశముందని సెంట్రమ్ వేదిక తెలిపింది.

సాధారణ ఎన్నికల తర్వాత ప్రభుత్వ వ్యయం ఆలస్యం కావడం, రుతుపవనాల ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం అధికంగా ఉండడం, దీనివల్ల దేశంలోని అనేక ప్రాంతాల్లో వరదలు రావడంతో పాటు అనేక అంశాలు డిమాండ్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేశాయి.

వార్షిక ప్రాతిపదికన సిమెంట్ డిమాండ్ 5-6 శాతం తగ్గింది. అయితే, ఇటీవల సిమెంట్ కంపెనీల సామర్థ్య విస్తరణతో, ఈ నివేదిక 2.70 శాతం వృద్ధిని అంచనా వేసింది. దక్షిణ భారతదేశంలో డిమాండ్‌లో ఏకీకరణ, ఉత్తర భారతంలో అధిక వినియోగం వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరం 3,4 త్రైమాసికాల్లో సిమెంట్ ఉత్పత్తుల ధరలు పెరుగుతాయని నివేదిక పేర్కొంది. డిమాండ్ పునరుద్ధరణ, ధరల పెంపుతో సిమెంట్ కంపెనీలు మిగిలిన అర్ధ సంవత్సరం మెరుగైన ఆదాయ వృద్ధి చూపుతాయని సెంట్రమ్ నివేదిక తెలిపింది.

## ఉద్యోగులకు రూ.330 కోట్ల విలువైన షేర్లను కేటాయించిన జొమాటో




**న్యూఢిల్లీ:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో తన ఉద్యోగులకు 12 మిలియన్ల స్టాక్‌లను కేటాయించింది. ఈ మేరకు ఎంప్లాయి స్టాక్ ఓనర్‌షిప్ కింద 1,19,97,768 షేర్లను కేటాయించేందుకు తాజాగా ఆమోదం తెలిపింది.

దీని విలువ దాదాపు రూ.330.17 కోట్లుగా ఉంటుందని పేర్కొంది. ఈ విషయాన్ని కంపెనీ తన ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో తెలిపింది. మొత్తం షేర్లలో 'ఈఎస్‌ఓపీ 2021' నుంచి 1,19,97,652 షేర్లు.. మిగిలిన 116 షేర్లు 'ఫుడ్డీ బే ఈఎస్‌ఓపీ 2014' స్కీమ్ కిందకు వస్తాయి. అయితే ఉద్యోగలుకు కేటాయించిన షేర్లు లాకిన్ ప్రక్రియకు లోబడి ఉండవని కంపెనీ తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి జొమాటో షేర్లు బీఎస్ఈలో రూ.275.20 వద్ద ముగిశాయి.

## ఫేక్ వెబ్‌సైట్లకు గూగుల్ చెక్..

### సెర్చ్ రిజల్ట్స్‌లో వాటికి వెరిఫైడ్ బ్యాడ్జ్




**న్యూఢిల్లీ:** గూగుల్‌లో ఏ అంశం గురించి సెర్చ్ చేసినా దాని తాలూకా నకిలీ ఖాతాలు దర్శనమిస్తుంటాయి. అది కంపెనీ అధికారిక ఖాతానేనా? కాదా? అనే విషయం తెలియకపోవడంతో చాలా మంది మోసపూరిత ఖాతాలనే వినియోగిస్తున్నారు. దీంతో బాధితుల సంఖ్య పెరుగుతోంది. వీటిని అరికట్టేందుకు ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ నడుంబిగించింది. అందులోభాగంగా తన సెర్చ్ రిజల్ట్స్‌లో కనిపించే ఫలితాలకు వెరిఫైడ్ బ్యాడ్జ్ అందించేందుకు సిద్ధమైంది. 'కంపెనీలకు సంబంధించిన అధికారిక ఖాతాలను గుర్తించేందుకు కొత్త ఫీచర్లు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రస్తుతం గూగుల్‌లోని నిర్దిష్ట వ్యాపారాల వెబ్‌సైట్ల పక్కనే చెక్ మార్క్‌లను చూపించేలా పరీక్షలు నిర్వహిస్తున్నాం" అని గూగుల్ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే గూగుల్ సెర్చ్ ఫలితాల్లో మైక్రోసాఫ్ట్, మెటా, యాపిల్ కంపెనీల అధికారిక సైట్ లింక్ పక్కన బ్లూ వెరిఫైడ్ బ్యాడ్జ్ కనిపిస్తోందని ధవెర్జ్ నివేదించింది. టెస్టింగ్ దశలో కొందరు యూజర్లకు మాత్రమే ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే గూగుల్ ఈ సదుపాయాన్ని ఇంకా రోలవుట్ చేయలేదు.

ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వాట్సప్‌ల్లో అధికారుల ఖాతాను గుర్తించేందుకు వెరిఫైడ్ బ్యాడ్జ్‌లు అందుబాటులోకి వచ్చాయి. వాటి సాయంతో ఫేక్ ఖాతాలను సులువుగా గుర్తిస్తున్నాం. ఇకపై అలాంటి సదుపాయమే గూగుల్ సెర్చ్ రిజల్ట్స్‌లోనూ కనిపించనుంది. మోసపూరిత కంటెంట్‌ను గుర్తించి వాటిని సెర్చ్ రిజల్ట్స్‌లో చూపించకుండా ఉండేందుకు గూగుల్ ఇప్పటికే ఆటోమేటెడ్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే.

## సిట్రోన్ అండ్ జీప్ ఇండియా.. ఫెస్టివ్ ఆఫర్లు.. ఇవీ ప్రత్యేకతలు..!



**న్యూఢిల్లీ:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీలు సిట్రోన్, జీప్ దసరా పండుగ సందర్భంగా కస్టమర్లకు స్పెషల్ ఆఫర్లు ప్రకటించాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి 31 వరకూ ఫెస్టివ్ క్యాంపెయిన్ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్లలో స్పెషల్ సర్వీసులు, డిస్కౌంట్లు, సేల్స్ తర్వాత సర్వీసులపై ఎక్స్ క్లూజివ్ డిస్కౌంట్లు ఉన్నాయి.

సిట్రోన్ ఇండియా ఫ్రీ ఫెస్టివ్ చెకప్స్ ఆఫర్ చేసింది. ఫెస్టివ్ కేర్ కార్నివాల్‌లో భాగంగా కార్ కేర్ ట్రీట్ మెంట్‌పై లేబర్ చార్జీల్లో 15 శాతం రాయితీ, సెలెక్టెడ్ యాక్సెసరీలపై 50 శాతం, సెలెక్టెడ్ మర్చండైజ్ పై 30 శాతం వరకూ రాయితీ అందిస్తుంది. నాలుగు టైర్ల రీప్లేస్ మెంట్ తోపాటు ప్రతి కొనుగోలుపై రూ.1000 మర్చండైజ్ యాక్సెసరీస్ కూపన్ అందిస్తోంది.

జీప్ ఇండియా సైతం ఫెస్టివ్ సీజన్ లో భాగంగా ఫ్రీ ఫెస్టివ్ చెకప్ ఆఫర్లు అందిస్తున్నది. సెలెక్టెడ్ విడి భాగాలు, లేబర్ చార్జీలపై 10 శాతం రాయితీ ఆఫర్ చేసింది. అలాగే కార్ కేర్ ట్రీట్ మెంట్ పై15 శాతం చార్జీలు, సెలెక్టెడ్ యాక్సెసరీలపై 30 శాతం డిస్కౌంట్, సెలెక్టెడ్ మర్చండైజ్ మీద 50 శాతం రాయితీ ఆఫర్ చేస్తోంది. కొత్త కస్టమర్లు రూ.2000 విలువైన మర్చండైజ్ కూపన్ అందిస్తుంది.




# విజేతగా ముంబై

### తనుష్ అజేయ శతకం..



లక్నో: దేశవాళీ క్రికెట్‌లో రికార్డు స్థాయిలో 42వ సారి రంజీ ట్రోఫీ గెలుపొందిన ముంబై 27 ఏండ్ల నిరీక్షణకు తెరపడింది. బ్యాటర్లతో పాటు బౌలర్ల అసమాన పోరాటంతో ముంబై ఎట్టకేలకు ఇరానీ కప్‌లో చాంపియన్‌గా అవతరించింది. రెండో ఇన్నింగ్స్‌లో తనుష్ కొతియాన్ (114 నాటౌట్) సంచలన ఆటతో రెస్టాఫ్ ఇండియా గెలుపు ఆశలపై నీళ్లు చల్లాడు. మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం సాధించిన ముంబైని విజేతగా ప్రకటించారు. దాంతో. ఆ జట్టు మొత్తంగా 15వ సారి ఇరానీ కప్‌ను హస్తగతం చేసుకుంది.

లక్నో వేదికగా రసవత్తరంగా సాగిన ఇరానీ కప్‌లో ముంబై మురిసింది. రంజీ ట్రోఫీలో రారాజు అయిన ఆ ఆజట్టు 27 ఏండ్ల తర్వాత తొలిసారి ట్రోఫీని కైవసం చేసుకుంది. సర్ఫరాజ్ ఖాన్(222) డబుల్ సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ కొట్టిన ముంబై ఆ తర్వాత ప్రత్యర్థిని తక్కువకే ఆలౌట్ చేసింది. అభిమన్యు ఈశ్వరన్(155), ధ్రువ్ జురెల్(93)లు ముంబై బౌలర్లను దీటుగా ఎదుర్కొని జట్టును గట్టెక్కించారు. అయితే.. షామ్స్ ములానీ(3/122), తనుష్ కొతియాన్(3/101)ల విజృంభణతో రెస్టాఫ్ ఇండియా ఇన్నింగ్స్ 416 వద్దే ముగిసింది. దాంతో, అజింక్యా రహానే సేనకు 121 పరుగులు ఆధిక్యం లభించింది.

### తిప్పేసిన సరన్ష్ జైన్

కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో ముంబై తడబడింది. రెస్టాఫ్ ఇండియా స్పిన్నర్ సరన్ష్ జైన్(6/126) ధాటికి టాప్ ఆటగాళ్లంతా డగౌట్‌కు క్యూ కట్టారు. ఓపెనర్ పృథ్వీ షా(76) అర్ధ సెంచరీతో మెరిసినా మిగతావాళ్లను సరన్ష్ క్రీజులో నిలబడనివ్వలేదు. దాంతో, 171 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి ఆలౌట్ ప్రమాదంలో పడింది.

ఆ పరిస్థితుల్లో తనుష్ కొతియాన్(114 నాటౌట్) అద్భుత పోరాటపటిమ చూపించాడు. మోహిత్ అవస్థి(51 నాటౌట్) అండగా రెస్టాఫ్ ఇండియా బౌలర్లను విసిగిస్తూ సూపర్ సెంచరీ సాధించాడు. అంతేకాదు.. ఆఖరి ఓవర్‌దాకా నిలబడి మ్యాచ్‌ను డ్రాగా ముగించాడు. తనుష్ పోరాటంతో ఐదో రోజు ఆట ముగిసే సరికి ముంబై 8 వికెట్ల నష్టానికి 329 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం కారణంగా ముంబై చాంపియన్‌గా నిలిచింది.

### మూనీ, మేఘన్ టాప్ షో..

## శ్రీలంకకు రెండో ఓటమి

**షార్జా:** మహిళల టీ20 వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా అదిరే బోణీ కొట్టింది. ఆల్‌రౌండ్ షోతో శ్రీలంక ను బెదరగొట్టిన ఆసీస్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట పేసర్ మేఘన్ షట్(3/12), యువ స్పిన్నర్ సోఫీ మొలినెక్స్ (2/20)లు చెలరేగడంతో ప్రత్యర్థిని వంద లోపే కట్టడి చేసిన కంగారూ జట్టు అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెన్ బేత్ మూనీ(43) ధనాధన్ ఆడడంతో ఆసీస్ ఖాతాలో భారీ విజయం చేరింది.

మహిళల టీ20 వరల్డ్ కప్‌లో ఆరుసార్లు విజేత అయిన ఆస్ట్రేలియా 9వ సీజన్‌ను ఘనంగా మొదలెట్టింది. బ్యాటుతో, బంతితో అద్భుతంగా రాణించి శ్రీలంకను చిత్తుగా ఓడించింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ అలీసా హేలీ(4)ని ప్రభోదిని బౌల్డ్ చేసి లంకకు శుభారంభిచ్చింది. అయితే.. బేత్ మూనీ(43 నాటౌట్) మాత్రం తన స్టయిల్లో ధనాధన్ ఆడి లంకను ఒత్తిడిలోకి నెట్టింది. కానీ, జార్జియా వరేహం(3) రనౌట్ కాగా అలీసా పెర్రీ(17) సైతం స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగింది. 35 పరుగులకే మూడు వికెట్లు పడినా మూనీ జోరు తగ్గించలేదు. ఆల్‌రౌండర్ అష్ గార్డ్‌నర్(12)లతో కీలక



భాగస్వామ్యాలు నెలకొల్పింది. యువకెరటం ఫొబే లిచ్‌ఫీల్డ్(9)తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చింది.

### అత్యుత్తమ స్పెల్‌తో..

షార్జా క్రికెట్ స్టేడియంలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకకు ఆస్ట్రేలియా బౌలర్లు చుక్కలు చూపించారు. పేస్ బౌలర్ మేఘన్ షట్(3/12) అత్యుత్తమ స్పెల్‌తో లంకను కూల్చింది. ఓపెనర్ విశ్మీ గుణరత్నే(0)ను డకౌట్ చేసి ఒత్తిడి పెంచింది. ఆ కాసేపటికే కెప్టెన్ చమరి ఆటపట్టు(3)ను అష్ గార్డ్‌నర్ ఎల్బీగా పంపింది. దాంతో.. 6 పరుగుల వద్దే ఓపెనర్లు పెవిలియన్ చేరారు. ఆ తర్వాత హర్షిత సమరవిక్రమ(23), కవిష దిల్హరి(5)లు ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు.

### టీమిండియాలో 'బెస్ట్ స్లెడ్జర్'

## ఎవరో చెప్పిన ఆస్ట్రేలియా క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం జరగడం సహజమే. కానీ, కొన్నిసార్లు ఇది తారస్థాయికి చేరుతుంది. ముఖ్యంగా ప్రతిష్ఠాత్మక టోర్నీల్లో జట్ల మధ్య తీవ్రమైన పోటీ వాతావరణం ఉంటుంది.

దీంతో ఎలాగైనా మ్యాచ్‌లో గెలవాలనే ఉద్దేశంతో ప్రత్యర్థి జట్టులోని కొంతమంది ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకుని మాటలతో కవ్విస్తారు. చాలాసార్లు బ్యాటర్లను టార్గెట్ చేస్తూ స్లెడ్జింగ్ చేస్తుంటారు. బ్యాటర్ల ఏకాగ్రతను దెబ్బతీసి వారిని త్వరగా ఔట్ చేయాలనే ఉద్దేశంతో ఇలా చేస్తుంటారు. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా జట్ల ఆటగాళ్ల మధ్య కూడా కవ్వింపులు, మాటల యుద్ధాలు జరిగిన సందర్భాలున్నాయి. నవంబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా మరోసారి బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది.

ఈ నేపథ్యంలోనే టీమ్ఇండియాలో వికెట్‌కీపర్ రిషభ్ పంత్ 'బెస్ట్ స్లెడ్జర్' అని ఆసీస్ క్రికెటర్లు ట్రావిస్ హెడ్, లబుషేన్, ఉస్మాన్ ఖవాజా, స్టీవ్ స్మిత్ పాట్ కమిన్స్, హేజిల్ వుడ్ పేర్కొన్నారు. చాలాసార్లు పంత్ ఏం చెబుతాడో తమకు అర్థం కాదన్నారు. కానీ, పంత్ చాలా ఫన్నీగా ఉంటాడని అన్నారు. ఇందుకు




సంబంధించిన వీడియోను స్టార్‌స్పోర్ట్స్ ఎక్స్ (ట్విటర్)లో పోస్టు చేసింది. తానెప్పుడూ ప్రత్యేకమైన ఉద్దేశంతో స్లెడ్జ్ చేయనని, సరదా కోసం ఇలా చేస్తానని పంత్ ఈ వీడియోలో పేర్కొన్నాడు. 2018-19 బోర్డర్- గావస్కర్ ట్రోఫీ సందర్భంగా పంత్ ఆస్ట్రేలియా క్రికెటర్లపై స్లెడ్జింగ్ చేశాడు. అప్పుడు ఆసీస్ కెప్టెన్‌గా ఉన్న టిమ్ పైన్‌ను లక్ష్యంగా చేసుకుని 'తాత్కాలిక కెప్టెన్' అంటూ ఆటపట్టించాడు. "మనం కోసం ఇక్కడికి ఒక ప్రత్యేక అతిథి వచ్చారు. తాత్కాలిక కెప్టెన్ అనే పదాన్ని మీరు ఎప్పుడైనా విన్నారా? జడేజా నువ్వు అతడిని ఔట్ చేయాల్సిన అవసరం లేదు. అందరూ (తమ జట్టు ఆటగాళ్లను ఉద్దేశించి) రండి. టిమ్ పైన్ మాట్లాడటానికి ఇష్టపడతాడు. అతను చేయగలిగినది మాట్లాడటం ఒక్కటే" అంటూ పంత్ ఎగతాళి చేశాడు. ఈ మాటలన్నీ స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి.

## 'రైట్ టు మ్యాచ్' నిబంధనపై అభ్యంతరాలు..

### బీసీసీఐకి ఫ్రాంచైజీల లేఖ

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్ వేలానికి ముందే ఎంతమందిని అట్టిపెట్టుకోవాలో బీసీసీఐ చెప్పేసింది. రిటెన్షన్ ప్రకారం ఐదుగురిని.. 'రైట్ టు మ్యాచ్' ద్వారా మరొకరిని.. మొత్తంగా ఆరుగురిని ప్రతి ఫ్రాంచైజీ రిటైన్ చేసుకొనే వీలుంది. అయితే.. రైట్ టు మ్యాచ్ నిబంధనలో చేసిన మార్పులను పలు ఫ్రాంచైజీలు వ్యతిరేకిస్తున్నాయి. త్వరలో జరుగబోయే మెగా వేలంలో ఆర్‌టీఎమ్ విధానం ద్వారా అత్యధిక ధర పలికిన ఆటగాడికి మళ్లీ బిడ్డింగ్‌కు అనుమతించే అవకాశం ఉండడం సరికాదని ఫ్రాంచైజీ యజమానులు బీసీసీఐకి లేఖ రాశారు. 'ప్రస్తుత రైట్ టు మ్యాచ్ నిబంధన ప్రకారం వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాడికి మరో అవకాశం ఉంటుంది. అప్పుడు అతడి కోసం పోటీపడే ఫ్రాంచైజీలు బిడ్డింగ్‌లో పాల్గొంటాయి. అలాంటప్పుడు ఫ్రాంచైజీలు రైట్ టు మ్యాచ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతాయి' అని ఐపీఎల్ జట్ల యాజమానులు బీసీసీఐకి విన్నవించారు.




కొత్త నియమం ప్రకారం.. టీమ్ 1 ఒక ఆటగాడి కోసం రైట్ టు మ్యాచ్ కార్డు ఉపయోగించు కోవాలనుకుంది. అయితే.. వేలంలో టీమ్ 2 అతడికి రూ.6 కోట్లు చెల్లించేందుకు సిద్ధమైంది. అప్పుడు మీరు రూ.6 కోట్లకు బిడ్ వేస్తారా అని టీమ్ 1ను వేలం నిర్వాహకులు అడుగుతారు. అందుకు వాళ్లు అంగీకరిస్తే.. అప్పుడు టీమ్ 2 వేలం పాటను పెంచే అవకాశముంది. సదరు ఆటగాడి కోసం టీమ్ 2 రూ.9 కోట్లకు బిడ్ వేస్తే.. అప్పుడు టీమ్ ఆర్‌టీఎమ్ ద్వారా రూ. 9 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ రూ.6 కోట్లకే టీమ్ 2 వేలం పాడకుంటే.. టీమ్ 1 ఆ క్రికెటర్‌ను అంతే మొత్తానికి ఆర్‌టీఎమ్ ద్వారా సొంతం చేసుకుంటుంది.

### ఆ జట్లకు వరం

ఐపీఎల్ 18వ సీజన్‌కు ముందే మెగా వేలం జరుగనుంది. ఈసారి కూడా విదేశాల్లోనే ఆక్షన్‌ను నిర్వహించేందుకు బీసీసీఐ సన్నాహకాలు చేస్తోంది. నవంబర్ చివరి వారం లేదా డిసెంబర్ తొలి రెండు వారాల్లో మెగా వేలం జరిగే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రతి మూడేండ్లకు ఓసారి జరిగే మెగా వేలం ఫ్రాంచైజీలకు చాలా కీలకం. ఇప్పటివరకూ ట్రోఫీ అందుకోని రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్లకు స్క్వాడ్‌లో భారీ మార్పులు చేసుకునేందుకు ఇది చక్కని అవకాశం.



## మాస్ డైలాగ్స్ తో అదరగొడుతున్న

# వరుణ్ తేజ్

వరుణ్ తేజ్ ఓ హిట్టు కోసం అల్లాడుతున్నాడు. 'గద్దలకొండ గణేష్' తర్వాత వరుణ్ తేజ్ చేసిన 'గని' 'గాండీవధారి అర్జున' 'ఆపరేషన్ వాలెంటైన్' వంటి సినిమాలు పెద్ద డిజాస్టర్స్ గా మిగిలిపోయాయి. దీంతో కచ్చితంగా హిట్టు కొట్టాలని 'మట్కా' చేశాడు. ఇది ఒక పీరియాడిక్ మూవీ. 'పలాస' ఫేమ్ కరుణ కుమార్ ఈ చిత్రానికి దర్శకుడు.మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తుంది. నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. తాజాగా ట్రైలర్ ని వదిలారు. రెండు నిమిషాల నిడివి కలిగిన 'మట్కా' టీజర్.. 'ఈదేశంలో చలామణీ అయ్యే ప్రతీ రూపాయిలో 90 పైసలు నూటికి ఒక్కడే సంపాదిస్తాడు. మిగతా పది పైసల కోసం 99 మంది కొట్టుకొంటారు. నువ్వు 90 పైసలు సంపాదించే ఒక్కడివి. 99 మందిలో ఒక్కడిలా మిగిలిపోకు. నీకా దమ్ముంది' అంటూ 'బొమ్మాళి' రవిశంకర్ పలికే మాస్ అండ్ ఇన్స్పైరింగ్ డైలాగ్ తో టీజర్ మొదలైంది. ఆ తర్వాత 'విశాఖపట్నం అంటే ఒకటి సముద్రం గుర్తుకు రావాలి... లేదా ఈ వాసు గుర్తుకు రావాలి' అనే మాస్ డైలాగ్ తో హీరో వరుణ్ తేజ్ క్యారెక్టరైజేషన్ ఏంటనేది తెలియజేశారు. ఒక మార్కెట్లో కూలీగా పనిచేసే అతను అసాధారణ వ్యక్తిగా ఎలా ఎదిగాడు? అనే పాయింట్ తో ఈ సినిమా రూపొందినట్టు తెలుస్తుంది. చివర్లో 'ధర్మం... మనకు ఏది అవసరమో అదే ధర్మం. మనిషిలో ఆశ చావనంత వరకూ నా యూపారానికి చావు ఉండదు' హీరో పలికే డైలాగ్ తో సినిమాలో విషయం ఉందని స్పష్టమవుతుంది.వరుణ్ తేజ్ గెటప్..లు కూడా కొత్తగా ఉన్నాయి. టీజర్ సినిమాపై అంచనాలు పెంచేస్తోంది.




# మా నాన్న సూపర్ హీరో ట్రైలర్ లాంచ్

సుధీర్ బాబు హీరోగా నటిస్తున్న చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఆర్ణ కథానాయిక. సాయాజీ షిండే, ఆమని, హర్షిత్ రెడ్డి తదితరులు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీ సెల్యూలాయిడ్స్, క్యామ్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సునీల్ బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 11 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషనల్ కార్యక్రమాల్లో వేగం పెంచింది. అందులో భాగంగా ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. సూపర్ స్టార్ మహేశ్ బాబు చేతుల మీదుగా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ఒకప్పుడు ఈ డబ్బు అవసరమే నా కొడుకును దూరం చేసింది.. దాని విలువ పాతిక సంవత్సరాలు అనే డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. నాన్న సెంటిమెంట్‌తో సినిమా ఉండనున్నట్లుగా ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. మొత్తంగా ట్రైలర్ ఆకట్టుకుంటోంది.



# రామ్ చరణ్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ నుంచి ఇప్పటి వరకు రెండు పాటలు విడుదలయ్యాయి. ఈ రెండు కూడా చార్ట్ బస్టర్ అయ్యాయి. జరగండి సాంగ్ లీక్ అవగా.. అదే పాటను ముందుగా రిలీజ్ చేశారు. కాకపోతే.. లీక్ అయిన సాంగ్, అఫీషియల్‌గా రిలీజ్ చేసిన సాంగ్ సింగర్స్ వేరు. కానీ లీక్డ్ వెర్షన్ వోకల్స్ బాగున్నాయనే టాక్ రావడంతో.. సినిమాలో అదే సాంగ్ ఉంటుందని తమన్ చెబుతున్నారు. ఈ పాట చూడ్డానికి విజువల్ పరంగా శంకర్ మార్క్ స్టైల్లో అద్భుతంగా ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇక రీసెంట్‌గా రిలీజ్ అయిన 'రా మచ్చా' సాంగ్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఇప్పటికే యూట్యూబ్‌లో 50 మిలియన్స్ వ్యూస్ రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ పాటకు థియేటర్లో మోత మోగుతుందనే చెప్పాలి. ఇక ఇప్పుడు థర్డ్ సాంగ్ రిలీజ్‌కు రెడీ అవుతున్నాడు తమన్. అక్టోబర్‌లోనే ఈ సాంగ్ రానుంది. అయితే ఈసారి పక్కా మెలోడీ ఉంటుందని ఇప్పటికే తమన్ క్లారిటీ ఇచ్చేశాడు. కానీ ఈ పాట చాలా స్పెషల్‌గా ఉంటుందని అంటున్నారు. ఈ సినిమాలో కియారా అద్వానీ, అంజలి హీరోయిన్లుగా నటిస్తుండగా.. చరణ్ తండ్రీ కొడుకులుగా డ్యూయెల్ రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే జరగండి సాంగ్‌లో చరణ్, కియారా జోడీని చూశాం. ఇప్పుడు థర్డ్ సింగిల్‌లో చరణ్, అంజలి జోడీని చూడబోతున్నాం. ఈ పాట చరణ్, అంజలి పై ఉంటుందని తెలుస్తోంది. ఈ సాంగ్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌లో ఉంటుందని అంటున్నారు. గేమ్ ఛేంజర్‌తో శంకర్ సాలిడ్ బౌన్స్ బ్యాక్ ఇచ్చినట్టే. మరి ఈ సారి శంకర్, తమన్ ఎలాంటి పాటను రిలీజ్ చేస్తారో తెలియాలంటే కొన్ని రోజులు ఓపిక పట్టాల్సిందే!



# 'త్రికాల'గా వస్తున్న శ్రద్ధాదాస్

శ్రద్ధాదాస్ , అజయ్, మాస్టర్ మహేంద్రన్ ప్రధాన పాత్రధారులుగా రిత్విక్ సిద్ధార్థ్ సమర్పణలో మినర్వా పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ చిత్రం 'త్రికాల'. 'ఫ్రిఫ్ట్ ఆఫ్ గాడ్' ట్యాగ్ లైన్. మణి తెల్లగూటి దర్శకత్వంలో రాధికా శ్రీనివాస్ నిర్మాత గా, శ్రీసాయి దీప్ చాట్ల, వెంకట్ రమేష్ దాడి, ఓంకార్ పవన్ లు సహ నిర్మాతలుగా ఈ చిత్రాన్ని నిర్మించారు. చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది. విజువల్ గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో ఫాంటసీ, హారర్ జోనర్ మూవీగా కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని, నేటి కాలానికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి సినిమాను తెరకెక్కించారు. కుమారి ఖండాన్ని పరిచయం చేస్తూనే మూల కథకు పురాణ నేపథ్యంతో పాటు నూతన హంగులను అద్దుతూ టీమ్ సినిమాను ఆవిష్కరించింది. దేవి చిత్రంలో బాల నటుడిగా మెప్పించిన మాస్టర్ మహేంద్రన్ ఈ చిత్రంతో ప్రధాన పాత్ర దారుడుగా మీ ముందుకు వస్తున్నారు. సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేలా ఈ సినిమాను దర్శకుడు మణి తెల్లగూటి అండ్ టీమ్ రూపొందిస్తున్నారు. త్వరలోనే మరికొన్ని విశేషాలను తెలియజేస్తామని చిత్ర యూనిట్ తెలియజేసింది.



# ఇవన్నీ కామన్ ఒప్పుకో అన్నాడు

బుల్లితెర ప్రపంచంలో తనకంటూ ఓ పేరు సంపాదించుకుంది ఆశా నేగి. పదేళ్లుగా టీవీ ఇండస్ట్రీలోనే రాణిస్తున్న ఈ బ్యూటీ కెరీర్ తొలినాళ్లలో ఎదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని తాజాగా బయటపెట్టింది. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. అప్పట్లో కో ఆర్డినేటర్స్ ఉండేవాళ్లు. ఏదైనా అవకాశాలున్నాయంటే వీళ్లే చెప్పేవాళ్లు. అలా ఓ వ్యక్తి నాకు తారసపడ్డాడు. తనతో మీటింగ్ కూడా అయింది. అప్పుడు నాకు ఇరవై ఏళ్లు. టెలివిజన్ ఇండస్ట్రీ అంటే ఇలా ఉంటుంది.. ఇక్కడ కొన్నింటికి ఓకే చెప్పాల్సి వస్తుంది. అప్పుడే నీకు ఎదుగుదల ఉంటుంది. పెద్ద పెద్ద టీవీ స్టార్లు కూడా ఈ పద్ధతిలోనే పాపులారిటీ తెచ్చుకున్నారు అన్నాడు. అతడి ఉద్దేశం ఏంటో అర్థమైంది. తను చెప్పినట్లే చేస్తేనే భవిష్యత్తు బాగుంటుందీ అంటే అలాంటి కెరీర్ నాకు వద్దే వద్దనుకున్నాను. నాకు ఏ మాత్రం ఆసక్తి లేదని అతడి ముఖం మీదే చెప్పాను. ఈ సంఘటనను నా ఫ్రెండ్‌తో షేర్ చేసుకున్నా.. ఇలాంటివి సర్వసాధారణం అని చాలా సింపుల్‌గా అనేశాడు అని చెప్పుకొచ్చింది. కాగా ఆశా నేగి పవిత్ర రిష్తా సీరియల్‌లో పూర్వీ దేశ్‌ముఖ్‌గా పేరు తెచ్చుకుంది. బారిష్, హనీమూన్ ఫోటోగ్రాఫర్ వెబ్ సిరీస్‌లలోనూ నటించింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.